GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

ఆదివారం, జూన్ 29, 2025 పేజీలు 3



## అందుబాటులో విత్తనాలు, ఎరువులు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ**

**టీ మీడియా, జూన్ 28,సత్తుపల్లి:** రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.



## అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల అప్రమత్తం

**-ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**టీ మీడియా, జూన్ 28,నీలగిరి :** జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బంధువులు, చుట్టు పక్కన వాళ్లను ఎంచుకుని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్లడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు.అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేసే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అన్నారు. వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేరుపై సేల్ డీడ్‌ను చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసినా, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసినా, అలాంటి వారి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందించాలని పేర్కొన్నారు.








# మాయా బజార్



## అసలును పోలీన నకిలీలు

**-కోట్ల రూపాయల జీరో వ్యాపారం**

**-పేరున్న బ్రాండ్లతో విక్రయం**

**టి మీడియా, జూన్ 28, ఖమ్మం బ్యూరో:** వినియోగ దారుల నమ్మకాన్ని ఆసరాచేసుకొని ఆక్కడ కోట్ల రూపాయలు విలువ చేస్తున్న రు.ఒక్క రూపాయి ప్రభుత్వం కు పన్ను రూపం లో చెల్లించరు.ఇచ్చే బిల్లు కూడా అసలు ను పొలిన నకిలీ ది కావడం గమనార్హం.నగరం లోని అజీజ్ గల్లీ కేంద్రం గా నగరం నలు వైపులా ఈ జీరో దందా విస్తరించి ఉంది.వీరు సరుకు నిలవ చేసే గౌదాం లు కూడా నిబంధనల కు విరుద్ధ మైనవి.ప్రమాదం కు అతిచెరువులోఉన్నాయి.అయినా అధికారులు అటువైపు చూడక పోవడం అనుమానం కలిగిస్తోంది. ధర ఎక్కువైనప్పటికీ ప్రముఖ బ్రాండ్ల పేరుతో ఉన్న వస్తువులను కొనుగోలు చేయడానికే చాలామంది ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే అవి ఎంతో నాణ్యంగా ఉంటాయని వారి నమ్మకం. కానీకొద్దిమందికేటుగాళు ఈనమ్మకాన్నేఆసరాగాతీసుకునిసొమ్ముచేసుకుంటున్నారు. ప్రముఖ బ్రాండ్లను పోలి ఉన్న నకిలీ వస్తువులను తయారుచేసి ప్రజలకు విక్రయిస్తున్నారు.వీరు విక్రయించే వస్తువులపై లోగో నుంచి ప్యాకింగ్, ఐఎస్ఐ ముద్ర, బార్ కోడ్ వరకు అన్నీ ఆ సంస్థకు చెందిన బ్రాండ్లవే పోలి ఉంటున్నాయి. వాటిని ఏ కోణంలోచూసినప్పటికీ అనుమానం రాని విధంగా ఉంటాయి. ఏది అసలు, ఏవి నకిలీ అని తేల్చుకోవడం సామాన్యుడికి అసాధ్యంగా మారింది. ఇటీవలతనిఖీలో పట్టుబడిన నకిలీ వస్తువులను చూస్తే



మిగతా 3లో

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-ఎస్పీ రోహిత్ రాజ్**

**టి మీడియా, జూన్ 28, పినపాక ప్రతినిధి:** పోలీసులు పెట్రోలింగ్, బ్లూ కోట్స్ వాహనాలలో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ సూచించారు. శనివారం ఆయన అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారుల,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## అప్రమత్తంగా ఉండాలి

**జడ్జి కీర్తి చంద్రికరెడ్డి**

**టీ మీడియా, జూన్ 28,ఇల్లెందు :** విద్యార్థినీ విద్యార్థులు చిన్న వయసు నుండే అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి

మిగతా 3లో

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని నియంత్రించాలి

**టి మీడియా, జూన్ 28, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల పరిధిలో పలు ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లను నియంత్రించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఎంఈఓ వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ, తల్లిదండ్రులకు తమ పిల్లలకు మంచి విద్య అందించాలని ఆలోచన ఉంటుందని,దీనిని అదునుగా చేసుకొని వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ ఒక నియంతలా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రతి ఏటా విద్యార్థి సంఘాలు ఈ సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ వారి నిర్లక్ష్యం మూలాన హద్దు అదుపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నియంతలా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయం పై ఆలోచన చేసి, ప్రతి ఏటా ఇష్టారాజ్యంగా పెంచుతున్న ప్రైవేటు పాఠశాలల ఫీజులపై నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25% ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, ఇసంపల్లి ప్రసాద్, గణేష్, శివ పాల్గొన్నారు.

## చలో పూసుగూడెం జయప్రదం చేయండి

**-కోడి అమరేందర్ యాదవ్,**

**టి మీడియా, జూన్ 28, పినపాక ప్రతినిధి:**



ఈనెల 30న ములకలపల్లి మండలం పూసుగూడెం సీతారామ పంప్ హౌస్ వద్ద బిఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ యువజన నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ,సీతారామ ప్రాజెక్టు నీటిని పక్క జిల్లాలకు తరలిస్తున్నందుకు నిరసనగా, బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు పిలుపుమేరకు, పూసుగూడెంలోని పంప్ హౌస్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.



## మాజీ ప్రధాని పి వి జయంతి వేడుకలు

**టి మీడియా, జూన్ 28, పినపాక ప్రతినిధి:**
భారత మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు జయంతి వేడుకలను శనివారం మణుగూరు లోని ప్రజాభవన్ లో ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పి వి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణ వేత్తగా,తొలి తెలుగు ప్రధానిగా ఆ పదవికి వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ,బహు భాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళ మండల అధ్యక్షులు సౌజన్య , సామ శ్రీనివాస్ రెడ్డి, గణేష్ రెడ్డి , గాండ్ల సురేష్ , మండల ముఖ్య నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం..

**-సీఐటీయూ**

**టీ.మీడియా,జూన్28,చింతూరు:**



చింతూరు మండలంలో ఉన్న జిసిసి హమాలీ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిసిసి అమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కార్మికులందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయాలి.దేశంలో మూడవసారి అధికారంలోకి బిజెపి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలన్నీ కూడా ప్రైవేట్ కరణ ఆపాలి. విశాఖ స్టీల్ ని ప్రైవేట్ కాలనీ ఆపాలి విశాఖ స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ఈ కూటమి ప్రభుత్వం కూడా కార్మికులఎనిమిది గంటల పని దినాన్ని పెంచుతూ రాష్ట్రంలో ఉన్న కార్మికులు 12 గంటలు 14 గంటలు వరకు పని చేయాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం చాలా దుర్మార్గం ఇది కార్మికుల ప్రభుత్వం కాదు పెట్టుబడుదారులకు కోసమే పని చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు దిగజారి పోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్మికులకి అనుకూలంగా ఉన్న చట్టాలని కూడా రద్దు చేయాలని చూస్తుంది. బ్రిటిష్ కాలం నుండి పోరాటం చేసి కార్మికులు ఎన్నో చట్టం సాధిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మాత్రం చట్టాలన్ని రద్దు చేయడానికి చూస్తున్నది కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల పైన రుద్దాలని చూస్తున్నది. కార్మికులకి కనీస వేతనం అమలు చేయడం లేదు. సమాన పనికి సమాన వేతనం. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కార్మికులకి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి. కార్మికుల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కార్మిక చట్టాలు హక్కులు కాపాడుకోవడానికి జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో దేశంలో ఉన్నటువంటి కార్మికుల లోకం మొత్తం కూడా ఆ రోజు సమ్మెలో పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ . జిసిసి హమాలీ కార్మికులు స్వామి. చంద్రయ్య. దూలయ్య. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**కస్తూర్భాలో వైద్యశిబిరం**

**టీ మీడియా, జూన్ 28, సింగరేణి (కారేపల్లి) :**
వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశాలతో శనివారం కారేపల్లి కస్తూర్భాగాంధి విద్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు పూటల స్నానంతో పాటు పొడి దస్తులు వేసుకోవాలని సూచించారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దోమలు వ్యాప్తి లేకుండా పరిసరాలు పరిశుభ్రత ఉండాలని దానికి విద్యార్థుల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ. ఝాన్సీ సౌజన్య, ఏఎన్ఎంలు చందన, సులోచన, సరస్వతి, ఉపాధ్యాయులు స్వాతి, విజయ, మమత ఆశాలు ఆదెర్ల దేవకరుణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్స్

**-సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.**

**టీ మీడియా, జూన్ 28, తిరుమలాయపాలెం**
:తిరుమలాయపాలెం మండలపరిధిలోని బచ్చోడు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల దమ్మాయిగూడెం టు కాకరవాయి వెళ్లే రోడ్డు ప్రక్కన్నే స్కూల్ ఉండటం వలన ఉదయం పూట పిల్లలు పాఠశాలకు వచ్చేటప్పుడు అదేవిధంగా మళ్లీ పాఠశాల వదలగానే ఇండ్లకి వెళ్లేటప్పుడు వచ్చే పోయే వాహనాలు ట్రాక్టర్లు , లారీలు, బైకులు వగైరా వాహనాలు అతి వేగంగా వెళ్ళటం వలన పిల్లలు పాఠశాలకు వచ్చే క్రమంలో., వెళ్లేక్రమంలో రోడ్డు దాటలేక ఇబ్బంది పడుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ పాఠశాలకు కొద్ది దూరంలో ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, అదేవిధంగా ఇచ్చట పాఠశాల కలదని సూచిక బోర్డులు పెట్టించాలని అధికారులను గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఇట్టి విషయాలను ఎప్పటినుంచో అధికారులదృష్టికి తీసుకువస్తున్నా ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి తక్షమైన పాఠశాలకు ముందు స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాద సూచికలను , పాఠశాల సూచికలను ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు అదేవిధంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఇట్టి విషయాలపై అధికారులు స్పందించాలని కోరుతున్నారు.





## కోర్టుతీర్పును అమలుచేయకుండా అన్యాయం

**-విలేకరుల ఎదుట బాధితరాలు ఆవేదన**

**టీ మీడియా, జూన్ 28, సింగరేణి (కారేపల్లి) :**
ప్రేమించి పెళ్ళి చేసుకోని వేధింపులకు గురిచేస్తున్న భర్త పై కేసు పెట్టగా మనోవర్తి ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చిందని దానిని అమలు చేయకుండా తన భర్త అన్యాయం చేస్తున్నాడని కారేపల్లి మండలం మాధారంకు చెందిన శ్యైలజా ఆరోపించింది. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మాధారంకు చెందిన ఏనుగు శివయ్య 16 ఏండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, మాకు ఒక కుమారుడు కలిగినట్లు తెలిపింది. నాపై అనుమానం పెంచుకున్న భర్త శివయ్య పుట్టిన కొడుకును సైతం కాదన్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తాను కోర్టులో భర్తపై కేసు వేసినట్లు తెలిపింది. డీఎన్ఏ పరీక్షలో సైతం ఇరువురి కొడుకుగా తేలిందని, దీంతో భార్య, కొడుకు పోషణకు మనోవర్తి చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని బాధితురాలు పేర్కొంది. అప్పటి నుండి మనోవర్తి ఇవ్వక పోవటంతో పాటు మాధారంలో శివయ్య పేరుతో ఉన్న భూమిని సైతం అమ్మకాని పెట్టాడని, మరో మహిళతో సహజీవం సాగిస్తున్నాడని శ్యైలజా ఆరోపించింది. దీనిపై కారేపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా పోలీసులు న్యాయం చేసే క్రమంలో మాధారంకు చెందిన కొందరు పెద్దమనుషులు నా భర్తకు వత్తాసు పలుకుతూ పోలీస్ స్టేషన్ నుండి తీసుకెళ్లారని ఆరోపించింది. శివయ్య పేరున ఉన్న భూమి తమ కుమారుడు పోషణ నిమిత్తం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి తహసీల్దార్, పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.

## సి.ఏం దృష్టికి సమస్యలు ఎమ్మెల్యే మట్టా

**టీ మీడియా, జూన్ 28, సత్తుపల్లి:**
శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవ%శీ%త్ రెడ్డిని మరియు రాష్ట్ర ముఖ్య సలహాదారులు వేము నరేందర్ రెడ్డి ని ఖమ్మంజిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి నివాసంలో కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చారు.త్వరలోనే నిధులు మంజూరు చేసి పరిష్కారం చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.





## పొలం బాట పట్టిన విద్యుత్ శాఖ సిబ్బంది

**-రైతులందరు కెపాసిటర్లు వాడాలి**

**టీ మీడియా, జూన్ 28,వేంసూరు:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి డివిజన్ లో గల వేంసూరు మండల%శీ%లోని భీమవరం గ్రామంలో శనివారం సత్తుపల్లి ఏడి బి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో వేంసూరు మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహనా సదస్సుని పొలంలో నిర్వహించారు.పంట చేల వద్ద పొలంబాట పట్టారు.అనంతరం రైతుల పొలాలలో ఉన్నటువంటి మోటార్ల దగ్గరికి వెళ్లి కెపాసిటర్లను ఎలా వాడాలో తెలియజేసారు. ఈ సదస్సు లో విద్యుత్ అధికారులు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన జాగ్రత్తలతో పాటు కెపాసిటర్ల వాడకంపై అవగాహన కల్పించారు. రైతులకు విద్యుత్ భద్రతపై తగు జాగ్రత్తలు సూచించారు. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఏదైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో: వేంసూరు ఏఈ గొడ్డటి అంకారావు,లైన్ మెన్ లు వెంకటేశ్వరరావు,రాజేష్, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## సిడిపిఓ కు సమ్మె నోటీసు

**టీ మీడియా, జూన్ 28,%--%పెనుబల్లి:**
పీఆర్సీ లో తమకు చోటు కల్పించాలని,కనీస వేతన ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అంగన్వాడీలు జూలై 09 న దేశ వ్యాప్తంగా జరగనున్న సమ్మెలో పాల్గొంటున్నామని తెలుపుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం పెనుబల్లిలో పర్యటించిన కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపీఓ నిర్మలాజ్యోతి,సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి లకు సమ్మె నోటీసులు ఇచ్చారు. సిఐటియు రాష్ట్ర నేత చలమాల విఠల్ రావు,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## మంచానికి పరిమితమైన సతీష్‌కు జర్నలిస్టు కిరణ్ కుమార్ ఆర్థిక సాయం

**టీ మీడియా, జూన్ 28 కొత్తగూడెం**
ప్రమాదవశాత్తు గోడ కూలి నడుము మీద పడడంతో గుబ్బల సతీష్ వెన్నుపూస దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. కుటుంబ పోషణకు ఆటోడ్రైవర్ వృత్తిగా జీవనం సాగిస్తున్న సతీష్ గత 15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అవస్థలు పడుతున్న దీన పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆర్థికంగా కుటుంబం నలిగిపోతుంది. వైద్యం, మెడిసిన్స్ కోసం వేలాది రూపాయలు ఖర్చవుతుంది. సతీష్ దీన పరిస్థితి కుటుంబ ఇబ్బందులను ఆర్థిక ఇబ్బందులను గమనించిన జర్నలిస్టు గండికోట కిరణ్ కుమార్ శనివారం గుబ్బల సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని నేనున్నానని ధైర్యం చెబుతూ.. ప్రతినెల వెయ్యి రూపాయలు మెడికల్ ఖర్చులకు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో సతీష్ రెండు కాళ్లు తొలగించకుంటే ప్రాణాలకే ప్రమాదమని, హైదరాబాద్‌లోని ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు. సాయం చేయటానికి మంచి మనసుతో పాటు ఆర్థిక సాయం కూడా చేసే తత్వం ఉన్న కిరణ్ వారికి అండగా నిలిచి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.



# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా, జూన్ 28,భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలో 0–5 సంవత్సరాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయిం చాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పని సరి అని అన్నారు. ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు, పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డులు పొందాలంటే ఆధార్ అప్ డేట్



చేసుకోవాలని సూచించారు.పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు.అంగన్ వాడీ కేంద్రాలు,హాస్పిటల్, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేసేలా చూడాలని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు. అప్ డేట్ ప్రక్రియ సంబంధించిన ఆధార్ సేవా కేంద్రాలకు తగిన సూచనలు చేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1947, %ఎజుూాఏబఱఅఝుఱ.అవ్.ఱఅ% ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ నమోదు కేంద్రాలు, ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ–డిస్ట్రిక్ మేనే జర్ సైదేశ్వరరావు ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజి యన్ యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మొహ్మద్ సొభన్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, డిప్యూటీ జెడ్ పి సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎల్డిఎం రామ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,నీలయ్య సెర్ప్ అడిషనల్ డి ఆర్ డిఒ రఘు కుమార్ జిల్లా మీసేవ మేనేజర్ మరియు సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాయా బజార్

అందరూ ఆశ్చర్యపోవాల్సిందే. హిందూస్థాన్ యూనిలీవర్, గోద్రేజ్ కంపెనీలు తయారుచేసే ఆల్‌అవుట్, గుడ్‌నైట్, వాషింగ్ పౌడర్లు,టీ, కాఫీ పొడులు, షాంపులను పోలి ఉన్న వస్తువులను తయారుచేసి వాటిని అమ్ముతున్నరు.

**అంతా నకిలీమయం**

ధనార్జనే ధ్యేయంగా హోల్‌సేల్ వ్యాపారులు బ్రాండెడ్ పేరుతో ఉన్న నకిలీలు అమ్ముతున్నారు. టీ, కాఫీ పొడులు, షాంపులు, సబ్బులు, బిస్కెట్లు, వంటనూనె, వాషింగ్ పౌడర్లు, విద్యుత్తు ఉపకరణాలు, టూత్‌పేస్టులు, ఫినాయిల్ ఇలా ఒక్కటేమిటి? అన్ని బ్రాండ్లతో వస్తువులు తయారుచేసి విక్రయిస్తున్నారు. ఎంఆర్‌పీ కంటే 10 శాతానికి పైగా తక్కువకే ఇస్తామంటూ వినియోగదారులను మోసగిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారుల నుంచి చిన్నపాటి కిరాణాషాపుల నిర్వాహకుల వరకూ ఈ నకిలీ వస్తువులను కొనుగోలు చేయడం గమనార్హం. నగరం లోఉన్న ప్రముఖ హోల్‌సేల్ దుకాణాలపై దాడులు చేసి పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఐఎస్‌ఐ ముద్రతో పాటు బార్?కోడ్ స్కాన్ చేసినా నకిలీదని తేలకవడంతో షాక్?కు గురయ్యారు. దీన్ని గమనించినట్లయితే అక్రమార్కులు ఎంత పకడ్బందీగా తయారు చేశారో అర్థం చేసుకోవచ్చు. సదరు కంపెనీల నుంచి ప్రతినిధులు వచ్చి పరిశీలించిన తర్వాతే నకిలీవని తేల్చడం గమనార్హం. వాటిని కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో తయారు చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ప్రత్యేక డీలర్లను నియమించుకుని జిల్లాకు సరఫరా చేస్తున్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి**

వాస్తవంగా వస్తువులకు ఉండే ధర కంటే తక్కువకే ఇస్తామని వ్యాపారులు చెబితే కచ్చితంగా వినియోగదారులు అనుమానించాలని అధికారులంటున్నారు.నకిలీ వస్తువులపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలిస్తే డిజైన్, బ్రాండ్ పేరు, ప్యాకింగ్ తదితర వాటిల్లో చిన్న చిన్న తేడా అయినా గమనించే అవకాశం ఉంటుంది.అసలైన బ్రాండ్‌తో పోలిస్తే నకిలీ వస్తువుపై ఉన్న రంగుల్లో కాస్త వ్యత్యాసం ఉంటుంది. బాగా మెరిసిపోయే రంగులలో ఉండేటటువంటి వస్తువులు నకిలీవి అయ్యే అవకాశం ఉంది.నమ్మకమైన దుకాణాల్లో కొనుగోలు చేయడం ఉత్తమం.అనుమానం కలిగితేస్థానికంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచిస్తున్నారు.%–% (మరికొన్ని వివరాలు మరో కథనం లో)

# అప్రమత్తంగా ఉండాలి

చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం, వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్.వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్.ఎం ఓ ఉమా శంకర్, బోధన, బోధనేతర, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోషలిస్ట్, సెక్యులర్ పదాల తొలగింపును పతిఘటించాలి

**టీ మీడియా, జూన్ 28 వైరాటౌన్**

పీడీపీఎస్ ద్వారా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పత్తి కొనుగోలు వెళు తుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చైనా రేర్ ఎర్త్ (మట్టి) కుదిపెస్తుందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా మండలం గన్నవరంలో జరిగిన సీపీఐ(ఎం) వైరా రూరల్ మండలం స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఉదయం "పార్టీ కార్యక్రమం – సీపీఐ(ఎం) విశిష్టత" పాఠ్యాంశం పొన్నం వెంకటేశ్వరరావు, మధ్యాహ్నం "పార్టీ నిర్మాణం–కర్తవ్యాలు" అనే పాఠ్యాంశం బొంతు రాంబాబు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం నుంచి సోషలిస్ట్, సెక్యులర్ పదాల తొలగింపును ప్రతిఘటించాలన్నారు. పత్తి కొనుగోళ్ల బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుని కార్పొరేట్ కంపెనీల చేతుల్లో పెట్టబోతుందన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కు పత్తి కొనుగోలు పద్ధతికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికి "ధర వ్యత్యాస చెల్లింపు పథకం" (పీడీపీఎస్) పథకాన్ని అమలులోకి తేస్తుందన్నారు. పీడీపీఎస్ పథకంలో రైతు తన పత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చని, మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తే మిగిలిన డబ్బును కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తారని తెలిపారు. సన్న, చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్న మన దేశంలో పీడీపీఎస్ పథకం పనిచేయదని, మధ్యప్రదేశ్ లో ఫెయిల్ అయినా అదిలాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమల్లోకి తెస్తున్నారని విమర్శించారు. కార్పోరేట్ల కోసం వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ, రైతు వ్యతిరేక నల్ల చట్టాల్ని మరో రూపంలో అమల్లోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, పత్తి కొనుగోలు నుంచి ప్రభుత్వం తప్పుకుంటే వ్యాపారులదే ఇష్టారాజ్యం అవుతుందని, వారే నేరుగా పత్తిని విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు సంపాదిస్తారని, కష్టపడిన రైతులకు పెట్టుబడి కూడా మిగలదన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక నుంచి 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ చేసిన ప్రతిపాదనను ప్రజలందరూ తీవ్రంగా ప్రతిఘటించాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని, భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని చేస్తున్న కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సోషలిజం, సెక్యులరిజం పదాలు స్వతంత్ర సమరంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతిబింబిస్తూ 140 కోట్ల భారతీయుల్లో ఐక్యత, స్ఫూర్తిని నింపుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు మేరుగు రమణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, మాగంటి తిరుమలరావు, బాజోజు రమణ, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, బాణాల వెంకట్రావమ్మ, జర్రిపోతుల పుష్పరాజ్యం, మేడా శారాబంది, గుడిమెట్ల మోహనరావు, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, కొణిదన కోటేశ్వరరావు, పౌల్, కారుమంచి సుధాకర్, బాణాల కృష్ణమాచారి, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రేహానా, షేక్ బిలాల్, షేక్ జినిమియా, నల్లమోతు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.